తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 147
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 17-12-2023

జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన
జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
email: jayabherinews@
gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

## జయభేరి అక్షర తూటా



శాసనసభలో ఆగం ఆగం

ఇంకా పొగరు చూపిచ్చుకుంటున్న ప్రతిపక్షం..

గవర్నర్ తీర్మానంపై చర్చించమంటున్న అధికారపక్షం..

ఇందిరమ్మ రాజ్యం అంటే ఏమిటో వివరించిన ప్రభుత్వం...

గడిచిన 10 ఏళ్లలో అభివృద్ధి జరిగిందా?
ఎగ్జామ్స్ జరిగిందా ఇంకా లెక్క తెలుసు అని
అనుకుంటున్నారు ప్రజలు.
దీని గురించి ఆలోచించండి సార్...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్ ... 2 లో





2 లో

## విధ్వంసమా!? అభివృద్ధి!?



# గరం గరం
## చలికాలంలో వేడి పుట్టించిన అసెంబ్లీ







## 10 వేలతో మెగా డీఎస్సీ

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి... ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి బాధ్యతలు చేపట్టాక.. ప్రజలకు ఇచ్చిన హామీలపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నారు. అన్ని అంశాలపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ... గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను సరిచేస్తున్నారు. ఇందులో భాగంగా మెగా డీఎస్సీపై కూడా చర్చిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త అందించబోతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు...త్వరలోనే మెగా డీఎస్సీ ద్వారా దాదాపు 9వేల 800 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని భావిస్తోంది.అయితే... గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నర మిగతా 4 లో

## అప్పులే చూస్తున్నారు ఆస్తుల సంగతేంటీ

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16

తెలంగాణ బలి దేవత ఎవరో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్. బలిదానం, నియంతృత్వం గురించి కాంగ్రెస్ మాట్లాడం హస్యాస్పదంగా ఉందని దుయ్యబట్టారాయన. కాంగ్రెస్ పాలనలో కరెంట్ షాక్తో 8వేలపైనే రైతులు చనిపోయారని విమర్శించారు. విద్యుత్ శాఖ 85 వేల కోట్ల అప్పులో ఉందని అసత్య ప్రచారం చేస్తున్నారన్న కేటీఆర్.. 2014కు ముందు ట్రాన్స్కో, జెన్కోకు అప్పులు ఉన్నాయని.. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత డిస్కంల ఆస్తులు రెట్టింపు చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. విద్యుత్ ఆస్తుల విలువ రూ. 1.37 లక్షల కోట్లు కాగా.. విద్యుత్ శాఖలో అప్పులకన్నా.. ఆస్తులే ఎక్కువ ఉన్నాయని మిగతా 4 లో

## పోతిరెడ్డి పాడుపై హరీష్ వర్సెస్ రేవంత్

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16

పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయంలో తెలంగాణ అసెంబ్లీలో తీవ్ర చర్చ జరిగింది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ఈ అంశాన్ని కేటీఆర్ లేవనెత్తారు. గత పాలకుల గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులకు అప్పట్లో జరిగిన తప్పులు గుర్తు చేస్తున్నామని అన్నారు. పోతిరెడ్డిపాడు విషయంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి అన్యాయం చేస్తుంటే అడగాల్సిన వాళ్లంతా హారతులు పట్టి సత్కారాలు చేశారని ఎద్దేవా చేశారు. అలాంటి వాళ్లను ఇక్కడ సభలో కీర్తిస్తూ బానిసలకు బానిసలుగా మిగులుతున్నారని శ్రీశ్రీ కవితను చదవి వినిపించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. అసలు మిగతా 4 లో



## మోడీ వైఫల్యం వల్లే.. దాడి


జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 16

లోక్సభ దాడి ఘటనపై ప్రతిపక్షాలు ఇప్పటికే భగ్గుమంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ,హోం మంత్రి అమిత్ షా సభలో ఈ దాడి గురించి మాట్లాడాలని, వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ స్పందించినప్పటికీ ప్రధాని మోదీ మాట్లాడాలి పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని మండి పడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విధానాల వల్లే ఈ సమస్య తీవ్రమవుతోందని విమర్శించారు. ద్రవ్యోల్బణమూ పెరుగుతోందని అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విటర్లో ఓ పోస్ట్ పెట్టారు. "ఈ దేశంలో యువతకు ఉద్యోగాలు రావడం లేదు. అందుకు కారణం ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే విధానాలే. ఇప్పుడు లోక్సభలో దాడి జరగడానికి కారణం కూడా నిరుద్యోగమే. భద్రతా వైఫల్యం తలెత్తింది. కానీ అది ఎందుకు జరిగిందో కూడా ఆలోచించుకోవాలి. దీనంతటికీ ప్రధాని మోదీయే కారణం. ద్రవ్యోల్బణమూ పెరుగుతోంది. **రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ**

## అక్రమ కట్టడాల కూల్చివేత

జయభేరి, మేడ్చల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సర్వేనెంబర్ 342, 329, 307లోని ప్రభుత్వ భూములు వెలసిన అక్రమ నిర్మాణాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్యలో రెవెన్యూ అధికారులు డిమాలేషన్ చేస్తున్నారు సుమారు ఈ సర్వే నెంబర్లలో వెలసిన 350 అక్రమ నిర్మాణాలను బాలనగర్ ఏసిపి గంగారం ఆధ్వర్యంలో ఏసిపి జగదిర్ గుట్ట జీడిమెట్ల సూరారం. పోలీస్ స్టేషన్ .పరిధిలోని పోలీస్ సిబ్బందితో ఆర్డీవో శ్యామ్ ప్రకాష్ గుప్తా ఐదు బృందాలతో హెచ్ఎండిఏ పహారిగోడలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు ఈ సందర్భంగా ఆర్డీవో శ్యామ్ ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ నిర్మాణాలు జరుగుతున్న విషయం మాకు అందిందని ప్రభుత్వ భూముల్లో వెలిసిన నిర్మాణాలను కూల్చివేస్తామని ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయించిన వారిపై కేసులు నమోదు చేద్దామని హెచ్చరించారు.



## గంజాయి పట్టివేత

జయభేరి, హైదరాబాద్

వెంగళరావు నగర్ పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు నిగా పెట్టారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఓ నలుగురు వ్యక్తులు గంజాయిని విక్రయించేందుకు వెంగళరావునగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతుండగా నలుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి ఒక కేజీ గంజాయి, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## ఉచిత బస్సులు బస్సు ప్రయాణం నిరసిస్తూ ఆటో డ్రైవర్ల ధర్నా

జయభేరి, వరంగల్

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని నెలకొల్పిన నేపథ్యంలో ఆట్లో డ్రైవర్ల ఫోటో గడవడం లేదంటూ ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ నిరసన ధర్నా చేపట్టారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆటో డ్రైవర్లు ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో డ్రైవర్లకు ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఆటో డ్రైవర్లు ఆందోళన చేపట్టారు వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో ఆటో డ్రైవర్లు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేసి భారీ ర్యాలీ నిర్వహించారు..



4 లో

## 10 ఏళ్లలో 14 దేశాల అవార్డులు

## మేడిగడ్డ పనులపై ఎల్ అండ్ టీ ఊహించని ట్విస్ట్



జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనకు సంబంధించి నిర్మాణం సంస్థ ఎల్ అండ్ టీ (L&T) తెలంగాణ నూతన ప్రభుత్వానికి ఊహించని ట్విస్ట్ ఇచ్చింది. బ్యారేజీలో కుంగిన ప్రాంతాన్ని, దెబ్బతిన్న పియర్స్ ను పునరుద్ధరించే పని తమది కాదని స్పష్టం చేసింది. ప్రభుత్వమే మరమ్మతులకు అయ్యే ఖర్చు చెల్లించాల్సి ఉంటుందని, అందుకోసం అనుబంధ ఒప్పందం చేసుకుంటేనే ముందుకెళ్తామని తెలిపింది. కాగా, బ్యారేజీ కుంగినప్పుడు మాత్రం నిర్వహణ గడువు ఇంకా ఉందని, పునరుద్ధరణకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ప్రాజెక్ట్ ఇంజినీర్లు అధికారికంగా ప్రకటించారు. సదరు నిర్మాణ సంస్థ కూడా ఈ మేరకు ప్రకటించింది. తాజాగా, ఆ బాధ్యత తమది కాదంటూ కాళేశ్వరం ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ) వెంకటేశ్వర్లుకి లేఖ రాసింది. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఆయన ఆ లేఖను కింది స్థాయి ఇంజినీర్లకు మిగతా 4 లో

## తీవ్రవాదులకు సహకరిస్తున్న దేశాలపై చర్యలు తీసుకోవాలి

◆ యూఎన్లో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్



జయభేరి, ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 16

సీమాంతర ఉగ్రవాదం, హింస కారణంగా ఎంతో నష్టపోయామని ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ అన్నారు. తీవ్రవాదులకు కొన్ని దేశాలు సహకారం అందిస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాంటూ చైనా, పాక్ పేర్లను ప్రస్తావించకుండానే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగ్రవాద గ్రూప్లు సరిహద్దుల గుండా అక్రమంగా ఆయుధాలను తరలిస్తున్నాయని.. ఇందులో డ్రోన్లు సైతం ఉన్నాయన్నారు. టెర్రరిస్టు గ్రూప్ల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను బట్టి వారికి ఎవరు సహాయం అందిస్తున్నారనే విషయం స్పష్టమవుతోందన్నారు.ఏ దేశం సహాయం లేకుండా ఇంత పెద్ద ఎత్తున ఆయుధాలను సేకరించలేరన్నారు. కొన్ని దేశాలు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూనే ఉన్నాయన్నారు. నేరాలకు పాల్పడడమే కాకుండా.. కరెన్సీని నకిలీ చేయడం, చెలామణి చేయడం, ఆయుధాలు, మాదకద్రవ్యాలు, సరిహద్దు ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి ఇతర మార్గాలను మిగతా 2 లో

## షిప్ హైజాక్..




జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 16

అరేబియన్ సముద్రంలో మాల్టా దేశానికి చెందిన వెజెల్ హైజాక్కి గురైంది. సోమాలియాకి వెళ్తున్న క్రమంలో కొందరు సముద్రపు దొంగలు ఈ షిప్ని హైజాక్ చేశారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఇండియన్ నేవీని సాయం కోరింది ఆ షిప్ సిబ్బంది. అప్పటికే అరేబియన్ సముద్రంలో ప్యాట్రోలింగ్ చేస్తోంది ఇండియన్ నేవీ. ఇప్పటికే సహాయక చర్యల కోసం సిద్ధమైంది. దీంతో పాటు కి చెందిన వార్షిప్నీ దారి మళ్లించింది ఇండియన్ నేవీ. హైజాక్కి గురైన వెజెల్కి సాయం చేసేందుకు బయల్దేరింది. ఈ మేరకు ఇండియన్ నేవీ అధికారికంగా ఓ ప్రకటన చేసింది. ఈ ప్రాంత భద్రతకు తాము ఎప్పటికీ కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది. అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్టు వెల్లడించింది. "హైజాక్కి గురైన వెజెల్ నుంచి మాకు సమాచారం అందింది. ఆరుగురు ఆగంతకులు హైజాక్ చేసినట్టు అక్కడి సిబ్బంది తెలిపింది. సమాచారం అందిన వెంటనే స్పందించాం. నావల్ మారిటైమ్ ప్యాట్రోల్ ఎయిర్క్రాఫ్ట్ని దారి మళ్లించాం. ఆ ప్రాంతంలో ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు భారత నేవీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. అంతర్జాతీయ భాగస్వాముల భద్రతకూ ప్రాధాన్యతనిస్తాం"మాల్టాకి చెందిన MV Reun షిప్ హైజాక్కి గురైనట్టు అధికారులు మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## గరం గరం...

తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అభూత కల్పన, అసత్యాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నాలుగో రోజు అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రతిపాదించగా, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ బలపరిచారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడీ వేడీ చర్చ సాగింది. గవర్నర్ దారుణమైన ప్రసంగం విన్నాక రాష్ట్రం ఎలా ఉండబోతుందో అర్థం అవుతోందని కేటీఆర్ మండిపడ్డారు. తాము ఎక్కడ ఉన్నా ప్రజా పక్షమే అని, కాంగ్రెస్ పాలనలో తాగు, సాగు నీరు, కరెంట్ కు దిక్కు లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో 50 ఎకరాల రైతు అయినా సరే గుంపు మేస్త్రీలా ఉండేవారని ఎద్దేవా చేశారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ తప్ప ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. అయితే, కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటే 2014 నుంచి మాత్రమే లెక్క వేయాలని భట్టి సూచించారు. పదేళ్లలో బీఆర్ఎస్ విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సూచనలు ఇస్తే సాగతిస్తామని చెప్పారు. ఈ క్రమంలో పదేళ్ల పాలనపై కాంగ్రెస్చర్చ జరగాలి అంటే, 50 ఏళ్ల పాలనపై చర్చ జరగాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు.గవర్నర్ ప్రసంగంలో అసత్యాలు తప్ప నిజాలు మాట్లాడలేదని కేటీఆర్ అనగా, మంత్రి పొన్నం అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో కేటీఆర్ ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారం ఉన్నా లేకున్నా మేము ప్రజాపక్షమే. తెలంగాణకు ఎన్నటికీ స్వపక్షమే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిటికైనా విపక్షమే. ప్రజల తరఫున గొంతు విప్పుతాం. గతంలో కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలకు చూపెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. పొన్నం ప్రభాకర్ తొలిసారి సభకు వచ్చారు. మంత్రి అయ్యారు. తొందర పడకండి. కేవలం క్రెడిట్ మాత్రమే మేం తీసుకుంటామంటే కుదరదు. ఆకలి కేకలు, కరెంట్ కోతలు, ఎన్కౌంటర్లు ఇవే కదా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అద్భుతాలు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ దేశంలోని అగ్ర స్థానంలో నిలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తాము రూ.81 వేల కోట్లు అప్పు చేశామని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, రూ.1.37 కోట్ల ఆస్తులు సృష్టించి కొత్త ప్రభుత్వానికి అప్పగించామని చెప్పారు. విద్యుత్ ప్లాంట్లు, సాగునీటి ప్రాజెక్టులు కట్టి వ్యవసాయాన్ని పండుగ చేశామని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ సామర్థ్యం 25 వేల మెగావాట్లకు చేరుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపైనా కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణ నిర్లక్ష్యం కావడానికి కాంగ్రెస్ పాలకులే కారణమని అప్పట్లో రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఈ క్రమంలో 2014లో అసెంబ్లీలో రేవంత్ మాట్లాడిన వ్యాఖ్యలను ప్రస్తావించారు.

'మా తండ్రి చనిపోతే దహన సంస్కారాల అనంతరం స్నానం చేద్దామని వెళ్తే బావులు ఎండిపోయాయి. బోరు దగ్గరకు వెళ్తే కరెంట్ లేదు. నాకున్న పరిచయాలతో కరెంట్ వేయిస్తే నీళ్లు రాలేదు. నెత్తిమీద కాసిన్ని నీళ్లు చల్లుకుని ఇంటికి వచ్చాం.' అని రేవంత్ అన్నారని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 కోసం ఎదురు చూస్తున్నారని, 200 యూనిట్ల వరకూ ఉచిత కరెంట్, రైతుబంధు రూ.15 వేలు వంటి హామీలను అమలు చేయాలని, ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1200 ఇస్తామన్నారని, ఇచ్చిన 6 గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. కాంగ్రెస్ కౌంట్ డౌన్ స్టార్ అయ్యిందని పేర్కొన్నారు.

**కుటుంబ పాలనను వ్యతిరేకించారు... గుర్తుంచుకోండి అంటూ కౌంటర్**

కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఓటు వేశారని, ఈ తీర్పుతో మొన్నటివరకు ఉన్న పాలకులకు ప్రజాభిప్రాయం అర్థం కావడం లేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రజల తీర్పును శిరసావహించాలన్న ఆలోచన, ధ్యాస లేదన్నారు. గతంలో పలుమార్లు మంత్రులు, ఉప ముఖ్యమంత్రులు చేసిన అనుభవం ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదన్నారు. కుటుంబానికి తప్పా, అర్హులకు ఇక్కడ స్థానం లేదని చర్చ జరపడం ద్వారా బీఆర్ఎస్ కుటుంబ పార్టీగానే కొనసాగుతోందని, ప్రజాభిప్రాయానికి విలువ ఇవ్వడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రసంగానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుతగలడంతో వెంటనే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని.. సభ్యులు అంతా సహకరించాలని కోరారు.ప్రజా జీవితంలో ఉన్నప్పుడు అడుగుతం, కడుగుతం అని శ్రీశ్రీ మాటల్ని గుర్తుచేశారు. ప్రజలు కుటుంబపాలనకు వ్యతిరేకంగా ఓట్లు వేశారని ఇకనైనా గుర్తించాలన్నారు. ప్రభుత్వంలో ఉన్న పార్టీని ప్రతిపక్షానికి పరిమితం చేసిన ప్రజలే మమ్మల్ని ప్రతిపక్షం నుంచి అధికారంలోకి తెచ్చారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా భవన్ కు వచ్చి ప్రజలు తమ సమస్యలు చెప్పుకుంటుంటే బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రగతిభవన్ ముందు ఉన్న గేట్లను బద్ధలుకొట్టి, మేం ప్రజలకు అవకాశం ఇచ్చామన్నారు. గతంలో సామాన్యులకు మాత్రమే కాదు, నేతలకు సైతం ఇందులోకి ప్రవేశం ఉండేది కాదన్నారు. హోం మంత్రి మహమూద్ అలీ సీఎం కేసీఆర్ ను కలిసేందుకు వెళ్తే.. ఒక హోం గోర్డు మీకు ఇక్కడ అనుమతి లేదని చెప్పారని రేవంత్ గుర్తుచేశారు.ఈటల రాజేందర్ వెళ్లినప్పుడు సైతం ఆయనకు సైతం ప్రవేశం లేదని, సహచర మంత్రిని అవమానాలకు గురిచేశారు.


ఈ విషయాన్ని 4 కోట్ల ప్రజలకు ఈటల చెప్పుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రజా యుద్ధనౌక, ఉద్యమ నేత గద్దర్ ను సీఎం కేసీఆర్ ను కలిసేందుకు మండుటెండలో నిల్చుంటే.. ఆయనకు సైతం ప్రవేశం లేని ప్రజాభవన్ లోకి రాష్ట్ర ప్రజలు అందరికీ ప్రవేశం తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉద్యమనేతలకు, మంత్రులకు సైతం ప్రవేశం కల్పించిన ప్రగతి భవన్ గేట్లు బద్ధలుకొట్టి తాము రాష్ట్ర ప్రజలందరికీ ప్రవేశం కల్పించామని రేవంత్ రెడ్డి చెప్పారు. మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు తొలి రోజు నుంచే అమలుకు కట్టుబడి ఉన్న పార్టీ తమదన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీ ఇవేమీ పట్టవన్నట్లుగా, వారం రోజులు పూర్తవ్వకముందే కొత్త ప్రభుత్వంపై విమర్శలు చేయడం చూస్తే నవ్వొస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తొలి కేబినెట్ భేటీలోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్దత కల్పించామన్నారు. మంత్రివర్గంలో తీసుకున్న విధాన పరమైన నిర్ణయాలను చట్టబద్ధం చేసేది శాసనసభ్యులు అందరూ అని చెప్పారు. బీఆర్ఎస్, ఎంఐఎం సలహాలు తీసుకుని చట్టాలు చేస్తామని.. ఈ విషయం మేనేజ్ మెంట్ కోటాలో అసెంబ్లీకి వచ్చిన వారికి అర్థం కావంటూ సెటైర్లు వేశారు.

## తీవ్రవాదులకు సహకరిస్తున్న..

సరఫరా చేయడం వంటి మార్గాల ద్వారా హాని కలిగిస్తున్నారన్నారు.తీవ్రవాద గ్రూపులు, వారికి మద్దతిచ్చే వారిపై ఐక్యరాజ్యసమితి ఏ మాత్రం సహనం చూపించొద్దని ఆమె కోరారు. ఉగ్రవాదులు హింసను కొనసాగించేందుకు ఆయుధాలను అందించడం ద్వారానే అతిపెద్ద సహాయాన్ని అందజేస్తున్నామన్నారు.కౌన్సిల్ తీవ్రవాద అంశాల పట్ల, వారికి మద్దతిచ్చే వారి పట్ల ఏమాత్రం సహనం చూపకపోవడం చాలా ముఖ్యమన్నారు. సరిహద్దు ఉగ్రవాదం, అక్రమ ఆయుధాలను ఉపయోగించి ఉగ్రవాద గ్రూపులు చేస్తున్న హింసతో భారతదేశం ఇబ్బంది పడుతుందన్నారు. ఉగ్రవాదులకు చిన్నపాటి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి అందించడం వల్ల కలిగే నష్టాలను భారత్కు తెలుసునన్నారు. ఉగ్రవాదుల ఏరివేతలో పెరుగుతున్న ఆయుధాలు చూస్తుంటే ఏ దేశం సహాయం లేకుండా వాళ్లు విజృంభించలేరని అర్థమవుతోంది. డైవర్షన్ పాయింట్లు, ట్రాఫికింగ్ మార్గాలను గుర్తించేందుకు అంతర్జాతీయ సహకారం అవసరమని నొక్కి చెప్పారు.

## షిప్ హైజాక్..

వెల్లడించారు. హైజాక్కి గురైన వెంటనే సిబ్బంది షిప్పై నియంత్రణ కోల్పోయింది. 2017 నుంచి ఈ తరహా దాడులు ఎప్పుడూ జరగలేదు. సోమాలియా పైరేట్స్ గతంలో ఇలాంటి దాడులు చేసినప్పటికీ ఇంత భారీ వెజెల్ని అధీనంలోకి తీసుకోవడం ఈ మధ్య కాలంలో చాలా అరుదు. ఈ ప్రాంతంలో నిఘా పెరగడమే ఇందుకు కారణం. అరేబియన్ సముద్రంలో ప్రయాణించే షిప్లు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే యూకే అలెర్ట్ జారీ చేసింది. ఎలాంటి అనుమానాస్పద కదలికలు కనిపించినా వెంటనే తెలియజేయాలని సూచించింది.




### కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# శాసనసభ సాక్షిగా... విధ్వంసమా!? అభివృద్ధ!?

**తెలంగాణ రాష్ట్రం వచ్చిన పదేళ్ల తర్వాత మూడవసారి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి సారథ్యంలో శాసనసభ సమావేశాలు రసవత్తరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా 'జయభేరి' శాసనసభ సమావేశాలపై కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ...**





...✍ కడారి శ్రీనివాస్
సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

✍ జయభేరి, హైదరాబాద్ :

గతం ఎంతో ఘనం. నేడే దుర్భర జీవితం అన్నట్టు!? 55 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఆగడాలను ఏకరువు పెడుతూ సభలో ప్రతిపక్ష నేత కేటీఆర్ చేసిన ప్రసంగం, పూర్తిగా పాత చింతకాయ పచ్చడి గానే మారింది. ముమ్మాటికి గత పది ఏళ్లలో తాము చేసిన అభివృద్ధి ఏంటో చెప్పుకునే పరిస్థితి కూడా శాసనసభలో కనిపించడం లేదు.

**39 టిఆర్ఎస్ శాసనసభ్యులు మౌనంగా చూడడమే తప్ప, కేవలం కేటీఆర్, హరీష్ రావు వీళ్లిద్దరేనా మాట్లాడే సరదాగా నేతలు!? మా సభ్యులను మాట్లాడనీయండి! అని చెబుతూ మేం ఎంతో గొప్ప వాళ్ళం అనే రీతిలో ప్రతిపక్ష నేత కేటీఆర్ మాట తీరు అహంకారి పోకడ ఇంకా పోనే పోలేదు.. నిజానికి సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ్యులు మంత్రులు ఇవ్వాలా గవర్నర్ ప్రసంగంపై తీర్మానాన్ని ప్రతిపక్ష నేతలు మిత్రపక్ష నేతలు తెలియజెప్పాలని తీర్మానాన్ని చేసిన నేపథ్యంలో ఈ విషయాన్ని మరిచిన ప్రతిపక్ష నేతలు పూర్తిగా తమ అధ్యక్షుని గణ కీర్తి ఎంతో గొప్పది అన్నట్టుగానే అదే పాత చింతకాయ పచ్చడిని నూనెలో వేయించి ఉల్లిపాయలతో సహా పచ్చడ ఘాటును చూపించే ప్రయత్నం చేశారు. మంచిదే జరిగింది పదేళ్లలో విధ్వంసమా!? అభివృద్ధ!? అనే విషయం చెప్పమంటే దాటవేసే ధోరణి కనిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు కింద దోచుకున్న సొమ్ము ఎంత లెక్క చెప్పరు!?**

**పౌరసరఫరాల శాఖలో లక్షల కోట్ల రూపాయలు అప్పుగా ఉన్నది అది ఎందుకు సమాధానం దొరకదు!? విద్యుత్ శాఖలో వందల కోట్ల అప్పు ఎందుకు అయిందో దాటవేసే ధోరణి!?**

అలాగే ప్రతి శాఖలో కోట్లకు కోట్ల అప్పులు కుప్పలుగా తెలంగాణ రాష్ట్రంలో ఎవరి నెత్తి మీద వేయాలని గత ప్రభుత్వం చేసిందో మాట్లాడుకునే పరిస్థితి శాసనసభలో కనిపించడం లేదు. అధికారపక్షం నేతలు గవర్నర్ తీర్మానం మీద ప్రసంగించండి అని పదే పదే చెప్పిన సభలో నుంచి వాకౌట్ చేసే లాగున ప్రతిపక్ష నాయకుల మాటలు శృతిని మించాయి. కేవలం తమ అధ్యక్షుని ఘన కీర్తిని చెప్పుడు కోవడానికే సరిపోయింది కానీ ప్రజా సమస్యలను ఒక్కటంటే ఒక్కటి కూడా మాట్లాడానికి కేటీఆర్ ప్రతిపక్ష నేత నేను ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలను ఆదరించారు అనే ధోరణిలో ఇంకా అహంభావ పూరిత మాటలు తగ్గించుకోవడం లేదు.

**పదేళ్లలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు లెక్క చెప్పరు!? పదేళ్లలో జరిగిన అభివృద్ధి ఏంటో వివరించరు!? పది ఇళ్లల్లో సాగునీరు తాగునీరు ఎన్ని ఎకరాలకు ఎంతగా పంచారు జవాబు దొరకదు!? నిజానికి గత పది ఏళ్లలో ఏం జరిగింది దుర్భరమా అభివృద్ధి సంక్షేమ ఇలా ఏం జరిగాయో వివరించుకుందామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పట్టించుకోని ప్రతిపక్ష నేతల మాటలు మరొక్కసారి ప్రజలకు ఎబెట్టుగానే కనిపించాయి! మహారాజశ్రీ గారికి రాజయోగం పట్టిందన్నట్టుగానే హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి మాజీ సీఎం తన ఇంట్లో కూర్చున్న సభలో ఉన్నట్టుగానే తలపించారు కేటీఆర్ ప్రసంగం.**

శాసనసభ సాక్షిగా ప్రజా సమస్యలను ప్రజా సమయాన్ని ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్న వీళ్లు ప్రజా సమస్యల గురించి మాట్లాడమంటే తమ వ్యక్తిగత విషయాల్లోకి 55 ఏండ్ల ఇందిరమ్మ పాలన గురించి మాట్లాడే కేటీఆర్ పదేళ్లలో తాము చేసిన అభివృద్ధి విధ్వంసం ఏంటో చెప్పరు. అసలు విధ్వంసం చేయనట్టుగానే మాట్లాడుతారు.! నలుగురు వింటే నవ్విపోదురు గాక అన్నట్టుగానే మేము చాలా సంక్షేమం అభివృద్ధి సాధించాం అవి చేశాను ఇవి చేశాం అంటూ నోటికొచ్చిన లెక్కలు చెబుతూ ప్రజల్ని తారుమారు పెట్టిన పదేళ్లలో ఇంకా శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అవే మాటలు అదే ప్రవర్తన!?

**బానిసలకు బానిసలు బానిసలకు బానిసలు అంటూ శ్రీశ్రీ గారిని గుర్తు చేసుకున్న కేటీఆర్ పదేళ్లలో సీఎంగా ఉన్న చంద్రశేఖర రావు కి బానిసలుగా ఎవరున్నారు మీ మంత్రులు మీ ఎమ్మెల్యేలు వాళ్లకింద బానిసలుగా తెలంగాణ సమాజం!? బానిసల గురించి మనం మాట్లాడేది!? అవునులే దొర అనే అహంకారంతో ఉన్న మీ నోటి నుంచి బానిసలు గాక మరి ఇంకే పదం వస్తుంది!? అని అనుకుంటూ తెలంగాణ ప్రజలు మరింతగా చీదరించుకుంటూనే ఉన్నారు. శాసనసభలో ఎలా ప్రవర్తించాలో మొట్టమొదటిసారిగా వచ్చిన కౌశిక్ రెడ్డి అరుపులు, పెడబొబ్బలు!? స్పీకరు మీరు కొత్తగా వచ్చారు మీకు తెలియదు సభ మర్యాదలు పాటించండి అని చెప్పిన వినకుండా అవే అరుపులు అరిస్తే అబద్ధం నిజమైపోతుందా!? పదేళ్లలో దోచుకున్న సొమ్ము దాచుకున్న ధనం చెరబట్టిన భూమి తెగమెక్కిన అవినీతి పూర్తిగా బయటకు తీయొద్దు!? అని అంటుంది తెలంగాణ సమాజం.**

అందుకే మార్పు కోసం ముక్కు సూటిగా తీర్పునిచ్చిన తెలంగాణ ప్రజలు అధికార పార్టీని ప్రతిపక్షంలో కూర్చోబెట్టి ప్రతిపక్షంలో ఉన్న పార్టీని అధికారపక్షంలో కూర్చోబెట్టిన ఘనత తెలంగాణ ప్రజలకే దక్కుతుంది. ఏది ఏమైనా శాసనసభలో ప్రజా సమస్యల గురించి అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడుకోవాల్సిన మాటలు పూర్తిగా గత కాంగ్రెస్ పాలనపై ఏకరూపెడుతూ కేటీఆర్ వద్దు అని వారించిన కాంగ్రెస్ ప్రభుత్వం వీటితోనే సభా సమయం పూర్తిగా వృధా అయిపోయింది. వృధా చేసింది సాక్షాత్ ప్రతిపక్ష నేతలే...

**ఇంకానా అంటూ చీదరించుకునే తెలంగాణ సమాజం ముందు ప్రతిపక్ష నేతలకు మాటలు లేవు... నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ బాధలు తీర్చలేని వారు అని ఎద్దేవా చేసిన కేటీఆర్ మరి ఇదే పదేళ్లలో మీరు సాధించిన ప్రగతి సంక్షేమం ఏంటో ప్రజలకు కచ్చితంగా చెప్పాలి అంటూ నల్లగొండ జిల్లా ప్రజలు అడుగుతున్నారు. ఇప్పటికే పేరు మోసిన జిల్లాల్లో పార్టీకి పుట్టగతులు లేకుండా ఓడిపోయిన మాటలు మాత్రం అహంకారపూరితమైన డైలాగులతో స్క్రిప్టులతో ముందుగాల్ని ప్రిపేర్ అయి వచ్చిన మీ ఆటతీరు చూస్తే అయ్యో పాపం అనుభవాలు ఛీ ఇంకా బుద్ధి రాలేదు అని అనుకోవాలని ఏమీ అర్థం కావట్లేదని తెలంగాణ ప్రజలు గుసగుసలు పెట్టుకుంటున్నరు..**

ఏది ఏమైనా శాసనసభ సాక్షిగా విధ్వంసం అభివృద్ధి జరిగిందా అనే విషయము లెక్కకు రాలేదు వ్యక్తిగత విషయాలపై గత చరిత్రలపైనే సాగింది ఇదే ఇప్పుడు తెలంగాణ సమాజం జీర్ణించుకోవడం లేదు. శాసనసభ సాక్షిగా ఒకరినొకరు దుర్భాషలాడుకోవడం దీనికి ప్రధాన కారణం ప్రతిపక్ష నేత కేటీఆర్ కావడం ఇంకా ఆ పార్టీ అహంకారానికి సాక్షిగ నిలుస్తుంది... ఇకనైనా గౌరవ శాసనసభ్యులు ప్రతిపక్షంలో కూర్చున్న వాళ్లు ప్రజలు చూస్తున్నారని సత్యాన్ని గ్రహించి జరిగిన పదేళ్లలో అభివృద్ధి ఏంటో జరిగిన నష్టం ఏంటో వివరిస్తే మంచిదని ప్రజలు ఆశిస్తున్నారు....

## మానవసేవే నా అభిమతం

◆ సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రియాజ్

✍ జయభేరి, మేడ్చల్ :

ప్రభుత్వానికి, ప్రజలకి మధ్య వారధిగా, అక్షరం సాక్షిగా, ప్రతిపక్ష పాత్రలో కూర్చునేది జర్నలిజం. అలాంటి జర్నలిజంలో తనకంటూ ఓ.. స్థానాన్ని ఏర్పరచుకొని, ప్రజా సమస్యలను, ప్రతిక్షణం అక్షరం సాక్షిగా సంధిస్తూ తనకున్న కాలి సమయంలో బడుగు బలహీన నిరుపేద వర్గాలకు కాలానికి అనుగుణంగా వారికి సాయం చేస్తున్నరు. సమాజ సేవలో భాగంగా అనాథలకు అన్నార్తులకు సాయం చేసే పెద్ద మనసున్న వారే సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ రియాజ్... తన పుట్టినరోజు సందర్భంగా చలికాలంలో చలికి వణుకుతున్న ఎంతోమంది నిరుపేదలకు బ్లాంకెట్స్ పంచుతూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు. జర్నలిస్ట్ అంటే ప్రతిక్షణం విరామ మెరుగక శ్రమించే కష్టజీవి. అలాంటి కష్టంలో కూడా తోటి అన్నార్తులకు నిరుపేదలకు సాయం చేసే మనసు కలిగి ఉండడం ఈ రోజుల్లో గర్వకారణం అని చెప్పాలి.. ఏది ఏమైనా సమాజానికి సేవ చేస్తూ జర్నలిజంలో తనకంటూ ప్రత్యేక ముద్రను వేసుకున్న మహమ్మద్ రియాజ్ నిజంగా మానవతావాది సమాజ హితం కోరే సామాజిక సేవకుడు అని చెప్పక తప్పదు....



## రాష్ట్రపతి విడిదికి ఏర్పాట్లు పూర్తి

✍ జయభేరి, హైదరాబాద్ :

బొల్లారంలోని రాష్ట్రపతి భవన్ కు రాష్ట్రపతి వస్తున్న నేపథ్యంలో అధికారులు పూర్తి ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 18న హైదరాబాద్ కు రాష్ట్రపతి రానున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆరు రోజుల పాటు హైదరాబాద్ లో ఉండనున్నారు. శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ఈ నెల 18వ తేదీన హైదరాబాద్ కు రానున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ శీతాకాల విడిది కోసం హైదరాబాద్ లో ఉంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

**రాష్ట్రపతి పర్యటనపై...**

రాష్ట్రపతి పర్యటనపై చీఫ్ సెక్రటరీ శాంతకుమారి ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. రాష్ట్రపతికి ఘన స్వాగతం పలకడంతో పాటు ఆమె విడిది ఏర్పాట్లు, భద్రతపరమైన చర్యల గురించి శాంతకుమారి సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రాష్ట్రపతి విడిది చేయనున్న బొల్లారంలోని రాష్ట్రపతి భవన్ లో ఏర్పాట్లు, అక్కడ భద్రతపై ఆమె చర్చించారు. ఈ సమీక్షకు వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు పోలీసు అధికారులు కూడా హాజరయ్యారు.

# దోమల నివారణకు ప్రత్యేక బృద్ధం

◆ పీర్జాదిగూడలో దోమల నివారణకు దోమల మందు పిచికారీ

**జయభేరి, మేడిపల్లి :**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నగర పరిధిలో ప్రతి డివిజన్లో 2 ఎలక్ట్రిక్ స్ప్రే మిషన్ల ద్వారా అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ అన్ని గృహాలకు డోర్ టూ డోర్ దోమలు మందులు పిచికారి కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... ఇంటి లోపల గోడలపై పిచికారీ చేసే దోమల మందు సింజెంట వారి ఐకాన్ (Syngenta ICON) క్రిమి సంహారక మందు వల్ల ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవని, ఈ మందు ద్వారా ఇంట్లోకి దోమలు రాకుండా నివారించవచ్చని, మందు పిచికారి చేసిన ప్రదేశాలలో నీటితో కడగటం వంటివి చేయడం ద్వారా మందు ప్రభావం తగ్గుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు. ప్రజలు గృహాలలో ఉన్న నీటి నిల్వలను అంటే పూల కుండీలు నీటి పాత్రలు, చెట్ల ఆకులు, కిటికీల సన్షేడ్లు, టైర్లు, ఇతర డంప్ చేయబడిన కంటైనర్లు & మెటీరియల్స్, స్తబ్దుగా ఉన్న డ్రైన్ పాయింట్లు, కూలర్లలలో నిల్వ ఉన్న నీళ్లు తీసివేయడంతో పాటు నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.





# గవర్నర్ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులకు అవమానం



**జయభేరి, డిసెంబర్ 16:**
మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం బొమ్మరాశిపేట గ్రామంలో గవర్నర్ తమిళ్ సై సౌందరరాజన్ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ ప్రజాప్రతినిధులను ఆహ్వానించి అవమానం జరిగేలా అధికారులు వ్యవహరించారని ఎంపిపి ఎల్లుబాయి బాబు ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం గ్రామ సర్పంచ్ కి సైతం స్టేజిపై కుర్చీ కూడా వేయలేదంటే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో దీని ద్వారా అర్థమవుతుందన్నారు. కార్యక్రమానికి ఆహ్వానించి ఇలా అవమాన పరచడం ఏంటని మహిళా ప్రతినిధులు ప్రశ్నించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనిత, సర్పంచ్ గీత, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపిటిసి ఇందిరా పాల్గొన్నారు.






పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఎం కన్వేన్షన్ నందు జరిగిన విజన్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ లో మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ఇంటర్మీడియట్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు.

**జయభేరి, మేడిపల్లి**



# కళ్యాణాలక్ష్మితో పేద కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు

◆ లబ్ధిదారులకు కళ్యాణాలక్ష్మి చెక్కులు అందజేసిన చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి



**జయభేరి, మేడ్చల్ :**
పేద తల్లిదండ్రుల ఆడపిల్ల పెళ్లికి కళ్యాణాలక్ష్మి పథకం వరంగా మారిందని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన 29 మందికి ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణాలక్ష్మి, షాధిముబారక్ చెక్కులను మేడ్చల్ తహశీల్దార్ శైలజ తో కలిసి లబ్దిదారులకు చెక్కులను మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ దీపిక మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహకారంతో మున్సిపల్ పరిధిలో ఎంతో మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎల్లపుడూ ప్రజల శ్రేయస్సును కోరుకునే మల్లారెడ్డిని మరొసారి మేడ్చల్ ఎమ్మెల్యేగా ఎన్నుకున్న మేడ్చల్ నియోజక వర్గ ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆడపిల్లల సంక్షేమం, సాదికారత కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని కొనియాడారు.కళ్యాణ లక్ష్మి, షాధి ముభారక్ పథకం పేదకుటుంబాలకు ఆర్దిక వెసులుబాటు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తుడుం గణేశ్, పెంజర్ల నరసింహ స్వామి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, కౌడే మహేశ్, కొ ఆప్షన్ మెంబర్లు ఆరె గీత, నవీన్ రెడ్డి , మహబూబ్ అలీ, పట్టణ మాజీ ఉపసర్పంచ్ మర్రి నర్సింహా రెడ్డి, నాయకులు శేకర్ గౌడ్, శ్రవణ్ కుమార్, మల్లేశ్ గౌడ్, రవీందర్, నాగరాజు, సాటె నరేందర్,రఫీ, మున్సిపల్ డిఈ విజయ లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రజాప్రతినిధులను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జయభేరి, డిసెంబర్ 16 :**
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని హైదర్ గూడలోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువలు, పూలమాలలతో సన్మానించి శ్రీశైల దేవస్థాన ప్రసాదాన్ని అందచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందని వారు స్పష్టం చేశారు. కాగా మంత్రిని,ఎమ్మెల్యేలను కలిసిన వారిలో అల్వాల్ సొసైటీ మాజీ చైర్మన్ తోట దేశమంత్ రెడ్డి, టిపిసిసి మెంబర్ యాప్రాల్ చంద్రశేఖర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట జగదీష్ గౌడ్, నేరేడ్మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్రా రాజలింగం, ఆల్వాల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సీమల సంతోష్ యాదవ్, సీనియర్ నాయకులు వీరన్నగారి భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జయభేరి, డిసెంబర్ 16 :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారని గవర్నర్ తమిళ్ సై పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం బొమ్మరాశిపేట లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ఆమె అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అధికారులు, స్థానిక ప్రజలు, మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా నూతన క్యాలెండర్, బ్రోచర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ మాట్లాడుతూ.. ఇక్కడి ప్రజలను కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుతం దేశం అన్ని రంగాల్లో దూసుకెళ్తూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వినూత్న పథకాలను ప్రవేశపెట్టి దేశ ప్రజలకు మేలు చేకూరుస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెడికల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ఆయుష్మాన్ భారత్ ఉందని, దీని ద్వారా రూ. 5 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చునని వివరించారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కింద నిరుపేదలకు గ్యాస్ సిలిండర్ లు అందచేస్తుందని తెలిపారు. ఇక పీఎం కిసాన్ బీమా ద్వారా రైతులు లబ్ది పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ శాంతామను, జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.







# గుర్తు తెలియని మృత దేహం లభ్యం



**జయభేరి, మేడిపల్లి :**
బొడుప్పల్ శోలే బార్ ఎదురు సందు చివరలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు అందజా 30 సం.లు పైబడి ఉండి, అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉన్నాడు. అతనికి సంబందించి ఎటువంటి వివరాలు కూడా తెలియరాలేదు. ప్రస్తుతం కేసు నమోదు చేసి, గాంధీ హాస్పిటల్ శవాగారం నందు భద్రపరచడం జరిగింది. వంటి పై ఎటువంటి గాయాలు లేవు, హిందువు, కుడి చేతి పై భాగంలో ఓం (గుర్తు) పచ్చ బొట్టు వేయబడి ఉన్నది. రెండు చేతులకు రబ్బర్ బ్యాండ్ ధరించి, కుడి చేతి చూపుడు వేలుకి ఉంగరం కల్గి ఉన్నాడు. పసుపు రంగు టీ షర్ట్ , క్రీమ్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మద్యం సేవించే అలవాటు అన్నట్లు అనుమానం ఉన్నది.

# చెరువులో దొంగ




**జయభేరి, మేడ్చల్**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో, ఒక ఇంట్లోకి చెరబడ్డ దొంగ, ఇల్లు గుల్ల చేసి పారిపోయేలోపే ఇంటి యజమానులు వచ్చేసారు. వారినుంచి తప్పించుకునే ప్రయత్నంలో దొంగ పక్కనున్న చెరువులోకి దుంకాడు. సురారం పోలీసులు సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని , దొంగని బయటికి తీసుకొచ్చే ప్రయత్నం చేసారు. పోలీసులు ఎంత నచ్చ చెప్పిన బయటికి రాకుండా చెరువు మధ్యలో కూర్చున్నాడు. అతి కష్టం మీద దొంగ ను బయటకు రప్పించారు.




# మల్లారెడ్డి మహిళా కళాశాలలో ముగిసిన స్పోర్ట్స్ మీట్

◆ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ప్రిన్సిపాల్ మాధవీలత

**జయభేరి, మేడ్చల్ :**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు సాగిన స్పోర్ట్స్ మీట్ శనివారం సాయంత్రం ముగిసింది. టెక్ ట్రోఫీ 2023 పేరిట నిర్వహించిన ఇంటర్ కళాశాలల క్రీడా పోటీల్లో పలు యూనివర్సిటీలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రో బాల్, బాస్కెట్ బాల్, టేబుల్ టెన్నిస్ వంటి పోటీలు నిర్వహించగా పలు జట్లు విజేతలుగా నిలిచాయి. మల్లారెడ్డి మహిళా కళాశాల జట్లు టోర్నిలో అన్ని క్రీడల్లో ప్రతిభ కనబర్చారు. శనివారం సాయంత్రం ముగింపు వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవీలత పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మహిళలు క్రీడారంగంలో సత్తా చాటాలని కోరారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు కళాశాలలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిణులు పాల్గొన్నారు.



ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## 10 వేలతో మెగా డీఎస్సీ

నెలల క్రితం 5,089 పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, భాషా పండితులు, పీఈటీ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు... మొత్తం లక్షా 76వేల 530 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో సెకండరీ గ్రేడ్ టీచర్ (SGT) పోస్టులకు అత్యధికంగా 60 వేల 190 దరఖాస్తులు వచ్చాయి. ఈ పోస్టులకు నవంబరు 20 నుంచి 30 వరకు పరీక్షలను నిర్వహించాల్సి ఉండగా.. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పరీక్షలను వాయిదా వేశారు. మరోవైపు... పెద్దసంఖ్యలో ఖాళీలు ఉండగా తక్కువ పోస్టులకే నోటిఫికేషన్ జారీ చేయడంపై నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే తాము అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఆ దిశగా అడుగులు వేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న (శుక్రవారం) అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై ప్రసంగంలోనూ డీఎస్సీ ప్రస్తావన వచ్చింది. వచ్చే ఆరు నెలల్లో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తారని ఆమె స్పష్టం చేశారు. అంతేకాదు... ఇప్పటికే మెగా డీఎస్సీపై రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టింది. గత నోటిఫికేషన్‌తోపాటు దరఖాస్తుల ప్రక్రియ, పరీక్షల నిర్వహణపై ఆర్థికశాఖ అధికారులతో విద్యాశాఖ అధికారులు సమావేశమై చర్చించారు. ఉపాధ్యాయ ఖాళీలు సుమారు 9వేల 800 ఉంటాయని విద్యాశాఖ వర్గాలు అంచనాకు వచ్చాయి. ఇక... తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9,370 ఉపాధ్యాయ ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉందని... గత జులైలో మంత్రివర్గ ఉపసంఘానికి విద్యాశాఖ స్పష్టంగా చెప్పింది. దానికి సంబంధించి గణాంకాలు కూడా సమర్పించింది. అయితే... అందుకు భిన్నంగా 5,089 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ జారీ చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం.

దీని వల్ల 4,281 పోస్టులకు కోత పడింది. మరోవైపు... గతంలో విద్యాశాఖ ప్రతిపాదించిన 9,370తోపాటు గత అక్టోబరులో స్కూల్ అసిస్టెంట్లకు హెచ్ఎంలుగా పదోన్నతులు ఇవ్వడం వల్ల మరో 450 ఖాళీలు అదనంగా వస్తాయని విద్యాశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన 9,820 ఖాళీలు ఉన్నాయి. మొత్తం ఖాళీ పోస్టుల భర్తీకి సిద్ధమవుతోంది తెలంగాణ ప్రభుత్వం. వచ్చే ఏడాది జూన్లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి పోస్టుల భర్తీ పూర్తయితే విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. దీంతో ఆలోగా ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశించినట్టు సమాచారం. అయితే... గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేస్తే సమస్యలు వస్తాయని విద్యాశాఖ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో ఇప్పటికే భర్తీ చేయాలని నిర్ణయించిన 5,089 పోస్టులతో కలిపి అనుబంధ నోటిఫికేషన్ను జారీ చేసే అవకాశం ఉంది. మరోవైపు... ఉపాధ్యాయ పదోన్నతులు పూర్తయితే మరో 8,500 వరకు ఖాళీలు ఏర్పడతాయని విద్యాశాఖ అంచనా వేస్తోంది. అయితే కోర్టు కేసులతో ఆగిపోయిన ఉపాధ్యాయ పదోన్నతులకు, డీఎస్సీకి ముడిపెడితే నియామకాలు పూర్తికావనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది.

## అప్పులే చూస్తున్నారు..

స్పష్టం చేశారు. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే నంబర్ వన్గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దామని.. విద్యుత్ సబ్ స్టేషన్లను గణనీయంగా పెంచింది తమ ప్రభుత్వమేనని అన్నారు కేటీఆర్. విద్యుత్ వినియోగం కూడా అభివృద్ధికి కొలమానం అని చెప్పుకొచ్చారాయన. మోటర్లకు మీటర్లు పెట్టం అని తెగేసి చెప్పాం.. మరి కాంగ్రెస్ మోటర్లకు మీటర్లు పెట్టమని చెబుతుందా? అని ప్రశ్నించారు కేటీఆర్. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు 24 గంటల కరెంటు ఇవ్వాలన్నారు. సివిల్ సప్లై శాఖలో 56 వేల కోట్ల అప్పులు ఉన్నాయని.. నిన్న గవర్నర్ తమిళిసై చెప్పారన్న కేటీఆర్.. రాష్ట్రం దివాలా తీయలేదు.. దివాలకోరు రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అప్పు అంటారు గానీ.. ఆస్తుల గురించి ఎందుకు చెప్పట్లేదని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తమ పాలనలో రాష్ట్రానికి అప్పుల కంటే ఆస్తులు ఎక్కువ సమకూరాయని కేటీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు.

### పంచ్ డైలాగులతో ....

పంచ్ డైలాగ్లు, ఘాటైన మాటల తూటాలతో తెలంగాణ అసెంబ్లీ హీటెక్కిపోయింది. తన ప్రసంగాన్ని మొదలుపెట్టడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్. 50ఏళ్ల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం తప్ప.. ఏముంది చెప్పుకోవడానికి అంటూ కేటీఆర్ మాటల తూటాలు పేల్చడంతో.. ఎదురుదాడికి దిగింది అధికారపక్షం. మొదట కేటీఆర్ వర్సెస్ పొన్నం, తర్వాత కేటీఆర్ వర్సెస్ భట్టిగా మాటల యుద్ధం జరిగితే... చివరికి కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్గా హాట్ అండ్ హీట్ డైలాగ్ వార్ నడిచింది. నాన్ రిలయబుల్ ఇండియన్ అంటూ కేటీఆర్పై పంచ్లేశారు రేవంత్. సీఎం మాటల తూటాలకు అంతే దీటుగా సమాధానం చెప్పారు కేటీఆర్. కొందరు ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి అర్థంకాదని.. ఎంత చెప్పినా ఆ ఎన్నారైలు అర్థంచేసుకోలేరని.. ఎన్నారై అంటే నాన్ రిలయబుల్ ఇండియన్ అంటూ కేటీఆర్పై పంచ్లు వేశారు సీఎం రేవంత్. మేనేజ్మెంట్ కోటా కింద తెలంగాణలో పదవులు అనుభవించిందెవరంటూ ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. దీనికి ధీటుగా సమాధానం ఇచ్చారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్. ఎన్నారైలకు టిక్కెట్ అమ్ముకున్నది ఎవరో చెప్పాలని ప్రశ్నించారాయన. 'తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న సీఎం కాదని.. ఢిల్లీ నామినేట్ చేసిన సీఎం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను ఎన్నారై అని సీఎం రేవంత్ కామెంట్ చేశారని.. పార్టీ అధ్యక్షురాలిని విదేశాల నుంచి తెచ్చుకున్నది ఏ పార్టీయే చెప్పాలని నిలదీశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే. ఇది చూస్తేనే ఎన్నారైలపై సీఎం రేవంత్ రెడ్డికి ఎంత ప్రేమ ఉందో అర్థమైందని ఎద్దేవా చేశారు. తెలంగాణను తెచ్చిన వ్యక్తిని ఏకవచనంతో సీఎం మాట్లాడారని.. ఈ పదేళ్లలో మా ప్రాణం పణంగా పెట్టి పని చేశామన్నారు కేటీఆర్. మా పదేళ్ల పాలనలో పాలమూరులో వలసలు బంద్ అయ్యాయని గుర్తు చేశారాయన. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలోని ప్రతి హామీని నిలబెట్టుకోవాలని.. కచ్చితంగా ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరాలని చెప్పారు కేటీఆర్ రెండు గ్యారంటీల్లో పావువంతు కూడా అమలు కాలేదు.. మార్చి 17కి వందరోజులు పూర్తవుతాయి. అప్పటి నుంచి కాంగ్రెస్ కౌంట్డౌన్ స్టార్ట్ అవుతుందని పేర్కొన్నారు. మొదటి క్యాబినెట్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామన్నారు..ఇప్పటివరకూ ఆ దిశగా ప్రయత్నాలు జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు కేటీఆర్.

## పోతిరెడ్డి పాడుపై హరీష్ వర్సెస్ రేవంత్

పోతిరెడ్డిపాడు విషయంలో నిజంగా దమ్ముగా పోరాడింది పీ జనార్దన్ రెడ్డి అని గుర్తు చేశారు. అప్పుడు అధికార పక్షమైన ఆయన రాజకీయ అంశాలు పట్టించుకోకుండా తెలంగాణ ప్రజల హక్కుల కోసం తిరగబడ్డారని చెప్పారు. పోతిరెడ్డిపాడు విషయంలో అన్యాయం చేయొద్దని కొట్లాడిన క్రెడిట్ పీజేఆర్కే దక్కుతుందన్నారు. ఆ టైంలోనే కడప జిల్లా ఇంఛార్జ్ గా నాయిని నర్సింహారెడ్డి ఉండేవారని తెలిపారు. పోతిరెడ్డిపాడు విషయంలో పీజేఆర్ మినహా పోరాటం చేసిన వాళ్లు ఎవరూ లేరని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్రావు కౌంటర్ ఇచ్చారు. పోతిరెడ్డిపాడు విషయంలో సభకు సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని రికార్డులను సరిచేయాలని చెప్పుకొచ్చారు. మా నాయకులే కొట్లాడారని ఆ రోజు రాజశేఖర్రెడ్డి కేబినెట్లో ఉన్న మంత్రులు మాట్లాడలేదని చెప్పడం సరికాదన్నారు. దీనిపై ప్రత్యేకంగా చర్చ పెడితే అన్నింటినీ చర్చించడానికి తాము సిద్ధమన్నారు హరీష్. రికార్డులు, వీడియో ఫుటేజ్ కూడా ఉంటుందన్నారు. రాజశేఖర్రెడ్డి కేబినెట్లో ఉన్న ఆరుగురు మంత్రులం 14 నెలలకే రిజైన్ చేశామని గుర్తు చేశారు హరీష్. ఎందుకు రిజైన్ చేస్తున్నాం ఆరు కారణాలు చెప్పామన్నారు. అందులో మొదటి కారణం పోతిరెడ్డిపాడు అంశాన్నే ప్రస్తావించాం. పోతిరెడ్డిపాడు నుంచి అక్రమంగా నీళ్లులు ఎత్తుకుపోతున్నారని చెప్పాం. తెలంగాణకు రావాల్సిన నీళ్లను సీమకు తరలించుకుపోతున్నందుకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్టు స్పష్టం చేశాం. తెలంగాణను ముంచి పులిచింతల ప్రాజెక్టు కడుతున్నందుకు రాజీనామా చేస్తున్నాం అని వివరించాం. 610 జీవో అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసినందుకు, నక్సల్స్ను ఫేక్ ఎన్కౌంటర్ చేస్తున్నందుకు రాజీనామా చేస్తున్నామని ఆనాడు వెల్లడించామన్నారు. పోతిరెడ్డిపాడు ఆపాలని తామంతా 45 రోజుల పాటు ఇదే శాసనసభలో పోడియంను చుట్టుముట్టామని గుర్తుచేశారు హరీష్. బడ్జెట్ సెషన్ మొత్తం పోరాడామన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ నేతలు చాలా మంది అప్పట్లో మంత్రులుగా ఉన్నారు వాళ్లెవరూ నోరు ఎత్తలేదు అని తెలిపారు. 2004లో అసలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే టీఆర్ఎస్ పార్టీ అన్నారు. చంద్రబాబు హయాంలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకపోతే టీఆర్ఎస్ దయతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్లో తెలంగాణ అంశాన్ని ప్రస్తావిస్తేనే కాంగ్రెస్తో పొత్తు పెట్టుకున్నామని వివరించారు. ఇంతలో మంత్రి శ్రీధర్బాబు కలుగజేసుకొని ఇలాంటి అంశాలపై చర్చ పెట్టుకోవాలంటే చాలా సమయం ఉందని... ఇప్పుడు మాత్రం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడాలని సూచించారు.

# వంద రోజులు.. అగ్ని పరీక్షే

✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16 :



రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అందరినీ కలుపుకుని ముందుకు సాగుతున్నారు. పాలనలో కూడా కొత్త దారిలో వెళుతున్నారు. ప్రజలకు అత్యంత చేరువగా ప్రభుత్వంతో పాటు పార్టీని చేరవేసేందుకు ఆయన కృషి చేస్తున్నారనే చెప్పాలి. ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం దగ్గర నుంచి ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు పర్చి ప్రజల్లో విశ్వాసాన్ని పొందగలిగారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కంటే ఇప్పుడు ఆయన పూర్తిగా పరిణితిని ప్రదర్శిస్తున్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ను ఆసుపత్రిలో పరామర్శించడంతో ఆయనకు అదనంగా పాయింట్లు చేరి మరింత బలోపేతమయ్యారనే చెప్పుకోవాలి. అయితే మరో మూడు నెలల్లో ముప్పు పొంచి ఉంది. లోక్సభ ఎన్నికలకు... లోక్సభ సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. మరో మూడు నెలల్లో లోక్సభ ఎన్నికలు జరుగుతున్న వేళ ఎక్కువ స్థానాలను గెలిపించడం పీసీసీ చీఫ్ గా, ముఖ్యమంత్రిగా ఆయనపై పెద్ద బాధ్యతే ఉందని చెప్పాలి. మూడు నెలల్లో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గరిష్టంగా పార్లమెంటు స్థానాలను గెలుచుకోవాల్సి ఉంటుంది. గతంలో వేరు. ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రి + పీసీసీ చీఫ్. ఎన్నికల ఫలితాలకు పూర్తిగా ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఏమాత్రం ఫెయిలయినా ప్రభుత్వంపై వ్యతిరేకత మూడు నెలల్లోనే వచ్చిందన్న సంకేతాలు ఢిల్లీకి చేరే ప్రమాదం మాత్రం పొంచి ఉందనే చెప్పాలి. అందుకే అలాంటి నిర్ణయం తీసుకుంటున్నారా? అంతా తానే అయి... అందుకే అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచారం వరకూ అంతా తానే అయి చూసుకోవాల్సి ఉంటుంది. మరొకరిపై ఫెయిల్యూర్ ను నెట్టే అవకాశాలు ఎంత మాత్రం లేవు. అయితే ఈలోపు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల మ్యానిఫేస్టోను మొత్తం గ్రౌండ్ చేయాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతమున్న పరిస్థితుల్లో రేవంత్ కు అది ఆషామాషీ విషయం కాదు. ఆర్థిక పరిస్థితి బహుశ సహకరించే అవకాశం ఉంటుందని భావించలేం. అప్పులు చేయాల్సి ఉంటుంది. ఇలా అప్పులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం పరిమితులకు లోబడి మాత్రమే అనుమతులు మంజూరు చేస్తుంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనే కేంద్రంలో ఉన్న బీజేపీ చేస్తుంది. అందుకే రేవంత్ కు పాలనతో పాటు హామీల అమలు కత్తిమీద సామే అవుతుందన్నది ఆర్థిక విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. అలాగని లోక్ సభ ఎన్నికలకు మూడు నెలల తర్వాత కూడా తాము ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేస్తామని చెప్పడం కుదరని పని.సాకులు చెబితే ఊరుకోరు. ఎందుకంటే వంద రోజుల్లోనే హామీలను, ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు మాట ఇచ్చి మరీ అధికారంలోకి వచ్చారు. ఇటు పార్టీ హైకమాండ్ నుంచి కూడా వత్తిడి ఉంటుంది. అన్నింటికీ బాధ్యత తానే తీసుకోవాల్సి ఉంటుంది. ఢిల్లీ నుంచి పరిశీలకులు దిగుతారు. వారి నుంచి కూడా వత్తిడి రానుంది ఇన్ని వత్తిడుల మధ్య రేవంత్ లోక్సభలను ఎదుర్కొనాలి. అంతే స్థాయిలో అత్యధిక స్థానాల్లో పార్టీకి విజయం అందించాలి. అప్పుడే రేవంత్ నాయకత్వాన్ని కూడా హైకమాండ్ విశ్వసిస్తుంది. అందుకే రానున్న వంద రోజులు ముఖ్యమంత్రి రేవంత్ కు గడ్డు కాలమేనన్నది విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది.

# 10 ఏళ్లలో 14 దేశాల అవార్డులు

✍ జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 16 :

నరేంద్ర మోదీఅంటే ఒక బ్రాండ్. భారత దేశ ప్రధానిగా పదేళ్ళుగా ఉన్న మోదీకి ఇక్కడ వారే కాదు ప్రపంచ దేశాల్లోనూ అభిమానులు ఉన్నారు. అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతిని గడించిన మోదీని చాలా దేశాలు తమ దేశానికి రావాల్సిందిగా ప్రత్యేక ఆహ్వానాలు పంపడమే కాక ఘనంగా సత్కరించాయి కూడా. ఈ క్రమంలోనే చాలా దేశాలు తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారాలను ప్రధాని నరేంద్ర మోదీకి బహూకరించాయి. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్తోసహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి గుర్తింపుగా వివిధ దేశాలు ఆయనకు అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారు. 2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి ఇప్పటివరకు 14 దేశాల అత్యున్నత జాతీయ అవార్డు లను అందుకున్నారని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ స్థాయిలో నరేంద్ర మోదీ చూపించిన రాజనీతిజ్ఞత, నాయకత్వమే ఇన్ని అవార్డులను గెలుచుకునేలా చేసిందని అంటున్నారు విదేశాంగ శాఖ సహాయమంత్రి వి మురళీధరన్. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత్ కు మరింత గుర్తింపు వచ్చిందని అన్నారు.



**మోదీకి అవార్డులు ఇచ్చిన దేశాలు**

2016 ఆఫ్ఘనిస్తాన్ స్టేట్ ఆర్డర్ ఆఫ్ ఘాజీ అమీర్ అమానుల్లా ఖాన్ అవార్డు
2018 ఫిబ్రవరిలో పాలస్తీనా నుంచి గ్రాండ్ కాలర్ పాలస్తీనా
2018 అక్టోబర్లో ఐక్యరాజ్యసమితి నుంచి యూఎన్ ఛాంపియన్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు
2019 ఏప్రిల్లో యూఏఈ నుంచి ఆర్డర్ ఆఫ్ జాయెద్
2019 ఏప్రిల్లో రష్యా నుంచి ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ
2019 జూన్లో మాల్దీవులు నుంచి ఆర్డర్ ఆఫ్ ది డిస్టింగ్విష్డ్ రూల్ ఆఫ్ ఇజుద్దీన్
2019 ఆగస్టో బహ్రెయిన్ నుంచి కింగ్ హమద్ ఆర్డర్ ఆఫ్ ది రినైసెన్స్
2020 డిసెంబర్లో సంయుక్త రాష్ట్రాలు నుంచి లెజియన్ ఆఫ్ మెరిట్
2021 డిసెంబర్లో భూటాన్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది డ్రాగన్ కింగ్
2023 మేలో ఫిజీ నుంచి ఆర్డర్ ఆఫ్ ఫిజీ
2023 మేలో పాపువా న్యూ గినియా నుంచి ఆర్డర్ ఆఫ్ లోగోహు
2023 జూన్లో ఈజిప్ట్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది నైలు
2023 జూలైలో ఫ్రాన్స్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్
2023 ఆగస్టో గ్రీస్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆనర్

# ప్రజాభవన్ వినియోగం ఇలా...

✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 16 :

తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి వారం క్రితం ప్రమాణం చేశారు. అదే రోజు ప్రగతి భవన్ కంచెను బద్ధలు కొట్టించారు. ఎల్బీ స్టేడియం వేదికగా ప్రమాణం చేసిన తర్వాత ప్రగతి భవన్ పేరును ప్రజాభవన్గా మారుస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై అందరికీ ఇందులోకి అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ప్రకటించారు. చెప్పినట్లుగానే డిసెంబర్ 8న ప్రజాదర్బాద్ నిర్వహించారు. సీఎం రేవంత్ స్వయంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.వారం తిరిగింది.. ప్రజాభవన్ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజాభవన్ను ఇకపై ప్రజల కోసమే వినియోగిస్తారని అంతా భావించారు. కానీ, డిప్యూటీ సీఎం అధికారిక నివాసంగా ప్రకటించారు. దీంతో అంతా అవాక్కయ్యారు. కొందరైతే సీఎం రేవంత్పై విమర్శలు మొదలు పెట్టారు. ప్రజాభవన్ అని చెప్పి భట్టికి ఎలా కేటాయిస్తారు? అని ప్రశ్నిస్తున్నారు.అయితే.. సీఎంను విమర్శిస్తున్నవారు.. భట్టికి కేటాయించడాన్ని తప్పు పడుతున్నవారు మర్చిపోతున్న విషయం ఏమంటే.. ప్రజాభవన్ పేరుతో ఉన్న ప్రాంగణంలో మొత్తం నాలుగు భవనాలు ఉన్నాయన్నది. అందులో ముఖ్యమంత్రి కేసీఆర్ నివసించిన భవనంతోపాటు.. మరో నాలుగు ఉన్నాయి. వీటిల్లో ఒకదాన్ని ఇప్పటికే ప్రజావాణి కోసం వినియోగిస్తున్నారు. మరో భవనాన్ని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటాయించారు. మిగిలిన మూడు భవనాల్లో ఒక భవనాన్ని సీఎం క్యాంపు కార్యాలయంగా..రెండోదాన్ని ఎవరికైనా మంత్రికి కానీ.. లేదంటే రాష్ట్రానికి వచ్చే అతిధులకు వినియోగించుకోవటానికి కేటాయించనున్నారు. ఇందులోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ నివాసం ఉండేవారు. మూడో భవనంలో ఎస్సీ.. ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.ప్రజాభవన్లోని ఐదు భవనాలు.. ఐదుగురికి కేటయించటం చూస్తే.. ఉన్న వనరుల్ని పూర్తిగా వినియోగించే తీరును సీఎం రేవంత్ ప్రదర్శించారని చెప్పాలి. అంతేకాదు.. ఈ మొత్తం భవనాల సముదాయాన్ని గతంలో ముఖ్యమంత్రి నివాసంగా ఉండేది. ఇప్పుడు అర్థమైందా? రేవంత్ తీసుకున్న నిర్ణయంలోని అసలు మర్మం. ప్రజావాణికి ఎలాంటి ఆటకం ఉండదు. పైగా పక్కనే డిప్యూటీ సీఎం ఇల్లు ఉండడంతో ప్రజావాణికి వచ్చే అర్జీలు త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం కూడా ఉంటుంది.



### లోపల ఇంద్రభవనమే

ఎన్నికలకు ముందు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే ప్రగతి భవన్ గేట్లు బద్ధలు కొడతామని ప్రకటించారు. అన్నట్లుగానే అధికారంలోకి వచ్చి.. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజే ప్రగతిభవన్ ముందు ఏర్పాటు చేసిన భారీ ఇనుప కంచెలు, ముళ్ల కంచెలను తొలగించారు. ఇప్పుడు ప్రజతి భవన్ను ప్రజాభవన్గా మార్చారు. ప్రమాణం చేసిన మరుసటి రోజే అందులో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రస్తుతం వారంలో రెండు సార్లు (మంగళ, శుక్రవారాల్లో) ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజాదర్బార్ పేరును ప్రజావాణిగా కూడా మార్చారు. ప్రజాభవన్లో నిర్వహిస్తున్న ప్రజావాణికి సమస్యలు చెప్పుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలి వస్తున్నారు. ఎక్కువగా భూ సమస్యలు, కబ్జాలు, దౌర్జన్యాలపై ఫిర్యాదులు చేస్తున్నారు.

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సాగించిన అరాచకాలపై ఫిర్యాదులు ఇస్తున్నారు. ఇదే సమయంలో కళ్లు చెదిరే రీతిలో కేసీఆర్ నిర్మించుకున్న ప్రజాభవన్ను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇదంతా తమ సొమ్ముతో కట్టుటకుని రాజభోగాలు అనుభవించారని, తమకు మాత్రం ఇందులో అనుమతి లేకుండా చేశారని చర్చించుకుంటున్నారు.

రేవంత్ రాకతో ప్రగతిభవన్లో అడుగు పెట్టే అవకాశం వచ్చిందంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు కూడా చాలా మంది ప్రగతి భవన్లోకి అడుగు పెట్టలేదు. ఇప్పుడు ఇలాంటి వారు కూడా ప్రగతి భవన్కు వచ్చి చూసి వెళ్లొచ్చని కాంగ్రెస్ నేతుల ఆహ్వానిస్తున్నారు. ప్రగతి భవన్ను ఎలా గడీగా మార్చారో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. తాజాగా ప్రజాభవన్ గురించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాజమహల్కు ఏమాత్రం తీసిపోకుండా కేసీఆర్ ఈ భవనాన్ని ఇష్టంగా నిర్మించుకున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో రాజదర్పం తొణికిసలాడేలా కాస్ట్ లీ ఫర్నిచర్ తో సుందరమైన గదులు కనిపిస్తున్నాయి. విశాలమైన హాల్, అతిపెద్ద డైనింగ్ ఏరియా, ఖరీదైన సోఫాలు, మిరిమిట్లు గొలిపే లైటింగ్ తో ప్రజా భవన్ ఇంద్ర భవనాన్ని తలపిస్తోందని ఈ వీడియోలను చూసిన ప్రతి ఒక్కరు కామెంట్ చేస్తున్నారు. కేసీఆర్ తాను నివసించడం కోసం ఇంత ఖరీదైన భవనాన్ని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకున్నారని, ఇదంతా ప్రజల సొమ్మే గా అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# నా ఊరు ఆ రోజుల్లో..రన్

✍ జయభేరి, హైదరాబాద్

పుట్టిన గడ్డను మారువకుండా సేవ కార్యక్రమాలను తెలంగాణ అమెరికా తెలుగు సంఘం చేస్తుందని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో... నెక్లెస్ రోడ్ లో ఏర్పాటు చేసిన 5కె రన్ ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. పీపుల్స్ ప్లాజా నుంచి జల విహార్ నుంచి తిరిగి పీపుల్స్ ప్లాజా వరకు ఈ రన్ సాగింది. సేవా దినోత్సవాల భాగంగా... నా ఊరు ఆ రోజుల్లో పేరిట నిర్వహించిన 5కె రన్ లో పెద్ద ఎత్తున్న యువతి, యువకులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలను ఖండాంతరలుకు వ్యాపింపజేసిన సంఘం ప్రతినిధులను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో పేద ప్రజల కోసం అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులతో కలిసి జుంబా డ్యాన్స్ చేసిన సుధీర్ రెడ్డి , యువతను ఉత్తేజపరిచారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## మేడిగడ్డ పనులపై..

పంపించారు.బ్యారేజీ కుంగిన చోట పియర్స్, పునాదికి ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఆ ప్రాంతంలోకి నీరు రాకుండా మళ్లించేందుకు కాఫర్ డ్యాం నిర్మించాల్సి ఉంటుంది. దీనికి రూ.55.75 కోట్లు ఖర్చవుతుందని సంస్థ అంచనా వేసింది. ఈ మొత్తానికి ఒప్పందం చేసుకోవాలని ఎల్అండ్ టీ సంస్థ ఈ నెల 2న కాళేశ్వరం ఈఎన్సీకి లేఖ రాసింది. దీన్ని ఈ నెల 5 ఆయన సంబంధిత ఎస్ఈకి పంపారు. అయితే, దెబ్బ తిన్న బ్లాక్, పియర్స్ పునరుద్ధరించడానికి సుమారు రూ.500 కోట్ల వరకూ అవసరమవుతాయని నీటి పారుదల శాఖ ప్రాథమికంగా అంచనా వేస్తూ వచ్చింది. కాగా, నీటిని పూర్తిగా మళ్లించి ఎంత మేర నష్టం జరిగిందో, పునరుద్ధరణ పని ఏం చేయాలనే దానిపై ఓ స్పష్టత వస్తుందని, ఖర్చు కూడా కచ్చిత అంచనా వెయ్యొచ్చని అధికారులు భావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ వంతెన ఏడో బ్లాక్ అక్టోబర్ 21న కుంగింది.

మరుసటి రోజే ప్రాజెక్ట్ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు సహా సంబంధిత ఇంజినీర్లు, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వంతెనను పరిశీలించారు. ఈ క్రమంలో బ్యారేజీ ఇంకా నిర్మాణ సంస్థ నిర్వహణలోనే ఉందని, పునరుద్ధరణ పని పూర్తిగా నిర్మాణ సంస్థే చేపడుతుందని బ్యారేజీ ఈఈ తిరుపతిరావు పేరుతో ఓ ప్రకటన విడుదలైంది. వంతెన డిజైన్ పూర్తిగా అధికారులదని, పునరుద్ధరణ పని తాము చూసుకుంటామని L&T సంస్థ మేనేజర్ కూడా అదే రోజు ఓ ప్రకటన విడుదల చేశారు. కానీ, ఇప్పుడు పునరుద్ధరణ బాధ్యత ప్రభుత్వానిదే అంటూ లేఖ రాయడం సంచలనం కలిగించింది.'బ్యారేజీ నిర్మాణంలో భాగంగా చేసిన పనికి తగ్గట్లు బిల్లు చెల్లించే పద్ధతి (నాన్ ఈపీసీ)లో ఒప్పందం జరిగింది. నీటి పారుదల శాఖ డిజైన్ అందించింది. 2018, ఆగస్ట్ 25 నాటికి పని పూర్తి చేయాల్సి ఉండగా, 2020 జూన్ 29 నాటికి పని పూర్తైంది. రూ.3,062.79 కోట్లకు ఒప్పందం జరగ్గా, టెండర్ విలువ 2.7 శాతం కంటే ఎక్కువ కోట్ చేయడం, పెరిగిన ధరలు, ఇలా మొత్తంగా కాంట్రాక్టర్ రూ.3,348.24 కోట్లు చెల్లించారు. ఒప్పందం మేరకు పని పూర్తైనట్లు 2021, మార్చి 15 సంబంధిత ఎస్ఈ ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. అయితే, ఒప్పందం ప్రకారం సివిల్ పనులకు డిఫెక్ట్ లయబిలిటీ పిరియడ్ (ఏదైనా నష్టం వాటిల్లితే బాధ్యత వహించే సమయం) 2 ఏళ్లుగా ఉంది. తాము, 2020, జూన్ 29 నుంచి, 2022, జూన్ 29 వరకూ డిఫెక్ట్ లయబిలిటీ టైంగా పేర్కొన్నాం. అధికారులు కూడా 2021, మార్చి 15న పని పూర్తై స్వాధీనం చేసుకున్నట్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చారు.' అని లేఖలో వివరిస్తూ, దీనికి సంబంధించిన ఆధారాలు సైతం జత చేశారు. కాగా, ఈఎన్సీ నుంచి గత అక్టోబర్ 25న, నవంబర్ 25న వచ్చిన లేఖల ఆధారంగా కొత్త పని చేపట్టాలంటే మళ్లీ ప్రత్యేక ఒప్పందం ఉండాలని, ఇది సైతం పరస్పర అవగాహనతో ఉండాలని L&T స్పష్టం చేసింది. కాఫర్డ్యాం నిర్మాణానికి రూ.55.75 కోట్లు ఖర్చవుతుందని, ఇది కూడా జీఎస్టీ, సీనరేజి ఛార్జీలు కాకుండా అని తెలిపింది. నిర్మాణ సమయంలో మెటీరియల్ లభ్యత, ధరల పెరుగుదల కూడా వర్తిస్తాయని స్పష్టం చేసింది.అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగగా, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ డ్యాం సేఫ్టీ నిపుణుల బృందాన్ని పంపింది. అనిల్ జైన్ నాయకత్వంలోని ఈ బృందం బ్యారేజీని పరిశీలించి పియర్స్ కుంగినట్లు గుర్తించి, దానికి గల కారణాలను అన్వేషించింది. కేంద్ర అధికారులు, రాష్ట్ర అధికారులతో అప్పుడు భేటీ అయిన సమయంలోనూ బ్యారేజీ ఇంకా నిర్మాణ సంస్థ నిర్వహణలోనే ఉందని ఇంజినీర్లు తెలిపారు. తాజాగా, పునరుద్ధరణ బాధ్యత ప్రభుత్వానిదేనన్న L&T లేఖతో అధికారులు ఏం చేస్తారో అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# జయభేరి సినిమా





## ఎంజాయ్ చేసిన భూమి పెడ్నేకర్

బాలీవుడ్ భామ భూమి పెడ్నేకర్ ఫుడ్ లవర్‌గా భిన్న రుచులను ఆస్వాదించే ఫొటోలను ఇన్‌స్టాగ్రాంలో పోస్ట్ చేస్తుంటుంది. లేటెస్ట్‌గా సండేను మహారాష్ట్ర వంటకాలతో ఎంజాయ్ చేసిన ఇమేజ్‌లను పోస్ట్ చేసింది. మహారాష్ట్రియన్ క్యూజిన్ పట్ల తన ఇష్టాన్నిసోషల్ మీడియా వేదికగా ఆమె చాటుకుంది. వెరైటీ మసాలాలు, కరివేపాకు, స్పైసెస్‌తో కూడిన సాబుదానా కిచిడీని పోస్ట్ చేసిన భూమి మరో స్లైడ్‌లో మిసాల్ రెసిపీని చూపింది. ఫుడీగా పేరొందిన భూమి పెడ్నేకర్ పలుమార్లు తనకిష్టమైన డిష్‌లను పోస్ట్ చేయడంలో ఏమాత్రం తటపటాయించదు. ఇన్‌స్టా స్టోరీస్‌లో ఘుమఘుమలను వడ్డించడంలో భూమి పెడ్నేకర్ ముందుంటుంది. గతంలో రియా కపూర్ ఇంట్లో జరిగిన థ్యాంక్స్ గివింగ్ వేడుకలకు సంబంధించిన ఫుడ్ ఐటెమ్స్‌ను కూడా ఆమె సోషల్ మీడియాలో డిస్‌ప్లే చేశారు.



## యుద్ధానికి సమయం ఖరారు?

'ధూమ్' సిరీస్‌లో జాన్‌అబ్రహం, హృతిక్, ఆమీర్‌ఖాన్‌లు పోషించిన సూపర్‌హీరోస్ పాత్రలపై ఓ బుక్ రాయొచ్చు. భారతీయ వెండితెరకు హాలీవుడ్ హంగులద్దిన పాత్రలవి. వాటి ప్రేరణతో 'వార్' చిత్రాన్ని కూడా నిర్మించింది యష్‌రాజ్ సంస్థ. ఇప్పుడు 'వార్2'కి రెడీ అయ్యింది. ఇందులో సూపర్‌హీరోగా మన టాలీవుడ్ స్టార్ తారక్ కనిపించనుండటం విశేషం. ఇది తెలుగు ప్రేక్షకులందరూ ఆనందించాల్సిన, గర్వించాల్సిన విషయమే. ప్రస్తుతం 'దేవర' షూటింగ్‌లో బిజీగా ఉన్న తారక్ 'వార్2' షూటింగ్‌లోకి ఎంట్రీ ఇచ్చేదెప్పుడు? అనే విషయంపై గతంలో పలురకాల వార్తలు వచ్చాయి. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే.. వచ్చే ఏడాది మార్చి రెండోవారం నుంచి తారక్ 'వార్2' షూటింగ్‌లో పాల్గొనబోతున్నాడు. రెండువారాలపాటు ఈ షెడ్యూల్ జరుగుతుందని తెలిసింది. మళ్లీ ఏప్రిల్‌లో 'దేవర' షెడ్యూల్‌లో పాల్గొంటాడు తారక్. మళ్లీ మే నెలలో 'వార్2' షెడ్యూల్ ఉంటుందట. ఈ షెడ్యూల్‌లో హృతిక్, తారక్‌లపై యాక్షన్ సన్నివేశాలను దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించనున్నాడు. దీనికోసం హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌ని రంగంలో దించుతున్నారనేది లేటెస్ట్ న్యూస్. ఇక 'వార్2' కథ విషయానికొస్తే.. ఇది ఇద్దరు స్నేహితుల కథ అని తెలుస్తున్నది. కొన్ని కారణాల వల్ల ఇద్దరూ విడిపోతారట. కానీ మంచి కోసం మళ్లీ కలిసి చెడుపై యుద్ధం చేస్తారట. ఆ ఇద్దరు స్నేహితులుగా హృతిక్, తారక్ నటిస్తుండగా, జాన్‌అబ్రహం ఇందులో నెగిటీవ్ పాత్ర పోషించనున్నట్టు విశ్వసనీయ సమాచారం. కైరా అద్వానీ కథానాయికగా ఖరారైనట్టు తెలుస్తున్నది.

## 'నా సామి రంగ' అచ్చ తెలుగు వరలక్ష్మీ

అగ్ర హీరో నాగార్జున నటిస్తున్న తాజా చిత్రం 'నా సామి రంగ'. విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి శ్రీనివాస చిట్టూరి నిర్మాత. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తున్నది. సోమవారం ఆమె ఫస్ట్‌లుక్‌కు విడుదల చేశారు. వరలక్ష్మీ పాత్రలో ఆమె సంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షయణీయంగా కనిపిస్తున్నది. 'కంప్లీట్ మాస్ యాక్షన్ చిత్రమిది. నాగార్జున పాత్ర గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. కథానాయిక అషికా రంగనాథ్ అభినయ ప్రధానమైన పాత్రను పోషించింది. కథాగమనంలో ఆమె క్యారెక్టర్ కీలంకంగా ఉంటుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం. కీరవాణి, కథ, మాటలు: ప్రసన్నకుమార్ బెజవాడ, సాహిత్యం: చంద్రబోస్, దర్శకత్వం: విజయ్ బిన్ని.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com